శీతల చెరువులో తగ్గిన నీటి మట్టం

వేసవికి ముందే అడుగంటుతున్న శీతల చెరువు

ధర్మారం, మార్చి9: ధర్మారంలో గుట్టల మధ్య ఆయువు పట్టుగా ఉండే శీతల చెరువు నీటి మట్టం తగ్గిపోయి కళతప్పుతున్నది. ఏటా వేసవి రాకముందే ఈ చెరువు అడుగంటుతున్నది. దీంతో ఆయకట్టు భూములను రైతులు పూర్తిగా సాగు చేయడం లేదు. ఈ క్రమంలో ఇటు రైతులు,మత్స్యకారులు తగినంత నీరు నిల్వ లేక నష్ట పోతున్నారు.

శీతల చెరువు కింద సుమారు 101 ఎకరాల వరకు ఆయకట్టు భూములు ఉన్నాయి. ఇక్కడి భూముల్లో దశాబ్దాల పాటు రైతులు వరి సాగు చేసేవారు. ఈ చెరువు కింద ఉన్న భూములు కరీంనగర్ –రాయపట్నం రహదారిని ఆనుకొని ఉండడంతో డిమాండ్ బాగా పెరిగింది. ఈ క్రమంలో కొంత మంది ఇండ్ల నిర్మాణాలకు భూములను విక్రయించారు. ప్రస్తుతం ఈ చెరువు కింద సుమారు 40 నుంచి 50 ఎకరాల వరకు ఆయకట్టు ఉందని తెలుస్తున్నది. ఏటా వేసవి వచ్చే సరికి నీటి మట్టం తగ్గిపోతుండడంతో ఇక్కడి రైతులు యాసంగిలో పంటలు సాగు చేయడం లేదు. వానకాలం సాగుకు మాత్రమే నీరందుతున్నది.

శాశ్వత సీసీ ఫీడర్ ఛానల్ లేక ..

ఈ చెరువులోకి ఎస్సారెస్పీ కాల్వ నీటి సరఫరాకు అవకాశం ఉన్నా శాశ్వత సీసీ ఫీడర్ ఛానల్ లేక ఆటంకం ఏర్పడుతున్నది. ఈ చెరువులోకి ఎర్రగుంటపల్లి శివారు వద్ద ఉన్న ఎస్సారెస్పీ డీ–83 కాల్వ తూము నుంచి పంట కాల్వ ద్వారా ధర్మారం ఊరకుంటలోకి వస్తుంది. ఊరకుంట తూము నుంచి కాల్వ నీరు శీతల చెరువులోకి వచ్చి నిండేది. కచ్చా కాల్వ కావడంతో ఏటా మట్టి కూలడం, గడ్డి పెరగడంతో నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడుతున్నది. ఊరకుంట కాల్వ నీటితో నిండినా, కాల్వ సక్రమంగా లేని కారణంగా శీతల చెరువులోకి నీరు సరఫరా కావడం లేదు. చెరువులో నీటి నిల్వ లేని కారణంగా మత్స్యకారులు పోసిన చేపలు ఎదగటం లేదు. వానకాలంలో పోసిన చేప పిల్లలు చెరువులో సరిపడా నీరు లేని కారణంగా సైజు ఎదగక నష్టం వాటిల్లుతున్నది మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సీసీ ఫీడర్ ఛానల్ నిర్మించాలని..

ఊరకుంట నుంచి శీతల చెరువు వరకు సీసీ ఫీడర్ ఛానల్ నిర్మిస్తే ఏడాదంతా నీటితో కళకలలాడుతుంది. ఇది వరకు ఉన్న పాత కాల్వను విస్తరించి సీసీతో నిర్మిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ఈ చెరువులో ఏడాది అంతా నీరు నిల్వ ఉంటే రైతులు, మత్స్యకారులకు మేలు చేకూరుతుంది. తాగు నీటి బావులు, బోర్ వెల్స్‌లో భూగర్భ జలాలు పెరుతాయి. శాశ్వత పరిష్కారానికి నీటి పారుదల శాఖ అధికారులుచర్యలు తీసుకోవాలని రైతులు, మత్స్యకారులు కోరుతున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జడ్జి వెంకట సచిన్‌రెడ్డి

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 9: మహిళలు భవిష్యత్‌లో కూడ అన్ని రంగాల్లో రాణించాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకట సచిన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో న్యాయమూర్తి మాట్లాడారు. అన్ని రంగాల్లో ముందంజలో ఉంటున్న మహిళలు విజయం దిశగా సాగాలన్నారు. మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి స్వారిక మాట్లాడుతూ మహిళలు ఏ విషయంలోనూ భయపడవద్దన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ కమిటీ న్యాయమూర్తి స్వారికతో పాటు 35మంది మహిళ న్యాయవాదులను సన్మానించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్, చిలకల పద్మజ, జూనియర్ ఎగ్జిక్యూటీవ్ వరలక్ష్మి, పీపీ నదిమ, ఏజీపీ కొండు సౌజన్య, పాండురంగారావు, గోసిక ప్రకాశ్, సంతోష్, మహేందర్, ప్రవీణ్ ఉన్నారు.

మహిళా అడ్వొకేట్‌ను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

జ్యోతినగర్, మార్చి 9: తబితా ఆశ్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వాహకులు మద్దెల దినేశ్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను సన్మానించారు. ఇక్కడ సన్మాన గ్రహీతలు గోలివాడ చంద్రకళ, దార శుశీల, రామ, స్వప్న, అబ్బోజు శ్రీదేవి, అన్నపూర్ణ, కంది సుజాత, శిరీష, సునీత, విమల, తస్లీ, అనంతమ్మ, కవిత, రజిత, శ్రీదేవితో పాటు వై లెనిన్, గంగరపు ప్రసాద మానస్‌కుమార్ ఆశ్రమం నిర్వహకులు వీరేందర్ నాయక్ ఉన్నారు.

రోడ్డు పనుల ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేసిన శిలాఫలకం

మంత్రి ప్రారంభించినా సాగని పనులు

- శిలా ఫలకం వేశారు.. పనులు మరిచారు..!
- మూడు నెలలైనా ప్రారంభం కాని రోడ్డు నిర్మాణం

మంథని రూరల్, మార్చి3: పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి ఖానాపూర్ మీదుగా ఎల్ మడుగు వరకు నిర్మించాల్సిన బీటీ రహదారి పనులు కొనసాగడం లేదు. కేవలం శిలా ఫలకానికి మాత్రమే పరిమితమయ్యాయి. మంథని మండలం ఖానాపూర్ శివారులో గోదావరి అందాలతో ఉన్న ఎల్ మడుగును పర్యాటక కేంద్రంగా మార్చాలనే సుదుద్దేశంతో పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి ఖానాపూర్ మీదుగా బీటీ డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.7కోట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. 25 నవంబర్ 2024న మంత్రి పనులు ప్రారంభించారు. అయితే దాదాపు మూడు నెలలు కావస్తున్నా రోడ్డు పనులు ఇంకా ప్రారంభం కాక పోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికల కోడ్ కారణంగా పనులు ప్రారంభించలేదు

పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి ఖానాపూర్ మీదుగా ఎల్ మడుగు వరకు బీటీ డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 7 కోట్లు మంజూరయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. రోడ్డు పనుల టెండర్ పీడీఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి వచ్చింది. పనులకు సంబంధించిన అగ్రిమెంట్ చేయాల్సి ఉండగా, అంతలోనే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో అగ్రిమెంట్ చేయలేదు. త్వరలో పనులు ప్రారంభిస్తాం.

కే. నవీన్‌కుమార్, డీఈఈ, పీఆర్, మంథని.

జూలపల్లిలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వద్ద పగుళ్లు పడిన సీసీ రోడ్డు

పగుళ్లు బారినా పట్టించుకోరా..?

జూలపల్లి, మార్చి 3 : గ్రామాల్లో అంతర్గత రహదారులు అధ్వాన్నంగా మారాయి. నెర్రలు, పగుళ్లు పడి, కంకర తేలిన సీసీ రోడ్లపై ప్రయాణం చేస్తూ వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. చాలా ఏండ్ల కిందట నిర్మించిన సిమెంట్ రోడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. జూలపల్లి, వడ్కాపూర్, కాచాపూర్, కీచులాటపల్లి, పెద్దాపూర్, కోనరావుపేట తదితర గ్రామాల్లో అంతర్గత రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. చాలా చోట్ల సీసీ రోడ్లపై గుంతలు పడి ఆనవాళ్లు కనిపించకుండా పోతున్నాయి. ప్రజలు అవసరాల కోసం రోడ్లను విచ్చలవిడిగా అడ్డంగా తవ్వి బాగు చేయక వదిలేస్తున్నారు. ధ్వంసమైన రహదారులపై ద్విచక్ర వాహనాలు కుదిపేస్తూ అదుపు తప్పి పడిపోతున్నాయి. కనీసం రహదారులకు మరమ్మతులు చేపట్టడం లేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సీసీ రోడ్ల పునర్నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బియ్యం వితరణ

గోదావరిఖని/యైటింక్లయిన్ కాలనీ, మార్చి 9: స్థానిక వీర్లపల్లిలోని ఈశ్వరకృప వృద్ధాశ్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్‌పూర్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి క్వింటాలు బియ్యం పంపిణీ చేశారు. గోశాలకు ట్రాక్టర్ ఎండిగడ్డి అందజేశారు. ఇక్కడ లయన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, ఆశ్రమం అధ్యక్షుడు పీటీ స్వామి, డైరెక్టర్లు గంట సత్తయ్య, సత్యనారాయణ ఉన్నారు.

నూతన కార్యవర్గం

సుల్తానాబాద్, మార్చి 9 ః సుల్తానాబాద్ డీసీఎం వ్యాన్ డ్రైవర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని అదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోడేటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కనవేణి రమేశ్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా లంకదాసరి రాజశేఖర్, జాయింట్ సెక్రటరీగా హన్మంతు కోశాధికారిగా బండారి చంద్రయ్యను ఎన్నుకున్నారు.

వాకర్స్ అసోసియేషన్

మంథని, మార్చి 9: మంథని వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా నాంపెల్లి రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా రావికంటి మనోహర్, కొమురోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఇసంపల్లి కొమురయ్య, వేల్పుల గట్టయ్య, సహాయ కార్యదర్శులుగా కుక్కడపు రామ్మూర్తి, చిట్టిమెల్ల సంతోష్, కోశాధికారిగా చిలువేరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంధం ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సహాయ కార్యదర్శిగా విష్ణు భక్తుల రఘు, తాటి సమ్మయ్య గౌడ్, క్రీడా కార్యదర్శిగా మూడెత్తుల సమ్మయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా లక్కాకుల నాగరాజు, లీగల్ అడ్వైజర్‌గా అడ్వకేట్ రాజేందర్ ఎన్నికయ్యారు.

తరలిన పద్మశాలీలు

జూలపల్లి, మార్చి 9 : హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన 17వ అఖిల భారత పద్మశాలీ మహాసభకు మండలం నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. వివిధ గ్రామాల నుంచి ప్రైవేట్ బస్సులు ఏర్పాటు చేసుకుని బయలుదేరారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు దేవసాని లక్ష్మిపతి, నాయకులు కోడూరి నాగరాజు, కొత్త రాజయ్య, జక్కని ఉమేశ్, ఉప్పుల తిరుపతి, దీకొండ పోశమల్లు, తుమ్మ సత్యం, కనకయ్య పాల్గొన్నారు.

గోపాల్‌పూర్ వైపు మళ్లిన పెద్దపులి

పులి జాడ కోసం వెతుకుతున్నఫారెస్టు అధికారులు

పులిపాద ముద్ర

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఫారెస్ట్ రేంజర్ రమేశ్

మంథని రూరల్, మార్చి 9: మండలంలోని బిట్టుపల్లి వైపు శనివారం రాత్రి వెళ్లిన పెద్దపులి తిరిగి ఆదివారం తెల్లవారు జామున గోపాల్‌పూర్ వైపు మళ్లినట్లు ఫారెస్ట్ అధికారులు పులి అడుగులను గుర్తించారు. బిట్టుపల్లి వైపు పెద్దపులి వెళ్లిన సమాచారం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు రాత్రంతా గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహించారు. ప్రజలు ఎవరూ బయటకు రాకుండా చర్యలు తీసుకున్నారు. ఆదివారం తెల్లవారు జామున బిట్టుపల్లి నుంచి గోపాల్‌పూర్ వైపు వెళ్లిన పెద్దపులి అడుగులను గోపాల్‌పూర్ కాలువ పక్కన అడుగులను గుర్తించారు. పెద్దపులి సంచారంతో బిట్టుపల్లి, గోపాల్‌పూర్, ధర్మారం, చిన్న ఓదాల గ్రామాల ప్రజలు తీవ్రంగా భయాందోళనకు గురవుతున్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ రమేశ్ మాట్లాడుతూ.. ప్రజలు ఎవరూ ఒంటరిగా తమ పంట పొలాలకు వెళ్లవద్దన్నారు. ఉపాధి హామీ కూలీలు పనులకు వెళ్లొద్దని సూచించారు. అదే విధంగా పులికి ఎలాంటి హాని చేయవద్దన్నారు. పులికి హాని చేసినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎవరైనా తమ పంట పొలాలకు రక్షణగా విద్యుత్ వైర్లను అమర్చినట్లయితే వెంటనే వాటిని తొలగించాలన్నారు. పులి జాడ తెలిసేంత వరకు అత్యవసరమైతే తప్ప ఎవరు బయటకు ఒంటరిగా వెళ్లవద్దన్నారు. ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది పులి జాడను తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు. పులి జాడను తొందరగా గుర్తించి తమకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రజా కళాకారుడు జాకబ్ చిరస్మరణీయుడు

గోదావరిఖని, మార్చి 9: ప్రజా కళాకారుడు జాకబ్ చిరస్మరణీయుడని వక్తలు పేర్కొన్నారు. స్థానిక న్యూఅశోక్ టాకీస్ వద్ద ప్రజా నాట్యమండలి ఏర్పాటు చేసిన జాకబ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం భాస్కర్ రావు భవన్‌లో నిర్వహించిన జాకబ్ స్మారక సభలో వక్తలు మాట్లాడారు. ప్రజా, కార్మిక, కళా క్షేత్రంలో సాంస్కృతిక సేనానిగా జాకబ్ సేవలు మరువలేనివని గుర్తు చేసుకున్నారు. విగ్రహావిష్కరణకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరయ్యారు. ఇప్టా జాతీయ నాయకుడు కే స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేణి శంకర్, జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, సీనియర్ జర్నలిస్టులు మాదాసు రామ్మూర్తి, మల్లావఝుల వంశీ, కవి, రచయిత భానూరి సత్యనారాయణ, జాకబ్ సోదరి యాంజిలా వెవిస్, భార్య లలిత జాకబ్, వివిధ సంఘాల ప్రతినిధులు, నాయకులు సంకె రాజేశ్, రామడుగు లక్ష్మణ్, రేగుంట చంద్రశేఖర్, గౌతం గోవర్ధన్, గోసిక మోహన్, కన్నం లక్ష్మీనారాయణ, లింగయ్య, ఎల్ ప్రకాశ్, రాజరత్నం, రమేశ్‌కుమార్, రాంచందర్ ఎంఏ గౌస్, శేఖర్, కరీం, రమ, తిరుమల, దయా నర్సింగ్, కనకరాజ్, స్వామి ఉన్నారు.

ఖనిలో జాకబ్ విగ్రహావిష్కరణ

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న చాడ వెంకటరెడ్డి, నాయకులు

వేదికపై పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

అపూర్వ సమ్మేళనం

ముత్తారం, మార్చి 9: ముత్తారం జడ్పీహెచ్ఎస్ 1999–2000 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. పదో తరగతి పూర్తయిన 25 సంవత్సరాల తరువాత మళ్లీ కలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆట పాటలతో ఆనందంగా గడిపారు. చదువు నేర్పిన గురువులను సన్మానించారు. ఇక్కడ హెచ్ఎం రాచకొండ శ్రీధరాచారి, ఉపాధ్యాయులు అశోక్, రఘునందన్, శంకరయ్య, సంపత్, ఓదెలు, సుదా టి రవీందర్ రావు, అశోక్, ధర్మలత, వాణీశ్రీ, పూర్వ విద్యార్థులు సతీశ్ , వీర స్వామి, సంజీవ్ , రవి, మధుకర్ , శ్రావణ్ , దేవేందర్ , పద్మ, సుజాత, మల్లేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థికి సాయం

ధర్మారం, మార్చి 9: డయాబెటీస్‌తో బాధపడుతున్న విద్యార్థినికి పలువురు సాయం అందించారు. ధర్మారం మండల కేంద్రంలో అంబేద్కర్ రస్తా వద్ద పూలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న మానసకు ముగ్గురు పిల్లలు. రెండో కూతురు హరిణి ధర్మారం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నది. హరిణికి ఐదేళ్ల వయసులోనే డయాబెటిస్ (షుగర్) సోకింది. థైరాయిడ్ సమస్య కూడా తోడవ డంతో ఆమె శారీరక ఎదుగుదల కూడా తగ్గిపోయి చిన్న పాపలా కనిపిస్తున్నది. హరిణి తండ్రి అనారోగ్యంతో బాధపడుతుండగా, కుటుంబ పోషణ అంతా తల్లి మానసపైనే పడింది. అటు కుటుంబ పోషణ, కూతురికి డయాబెటిస్ చికిత్స కోసం రోజూ ఇన్సులిన్ మందులకు కొనడానికి మానస సతమతమవుతుంది. ఆ కుటుంబ దీన పరిస్థితి తెలుసుకున్న ధర్మారం జడ్పీ ఉన్నత పాఠశాల 2002–03 బ్యాచ్ పదో తరగతి మిత్ర బృందం శ్రావణ్, మహేశ్, శ్రీనివాస్,రాజు తిరుపతి హరిణికి రూ.10 వేలు అందజేశారు.

సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

దుండగులను శిక్షించాలి

మంథని, మార్చి 9: అంబేద్కర్‌ను అవమానపరిచిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం నగునూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి కొంత మంది దుండగులు చెప్పుల దండ వేసి అవమాన పరిచారన్నారు. వెంటనే వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గణేశ్, తిరుపతి, సురేశ్, ప్రసాద్, ఖలీల్, సంపత్, సర్వర్, రఘుపతి పాల్గొన్నారు.

జాతర ప్రారంభం

అంతర్గాం, మార్చి 9: మూర్మూరులో యాదవులు ఆరాధ్య దైవంగా భావించే గోపు కొమురయ్య జాతర ఆదివారం ప్రారంభమైంది. లోక కల్యాణార్థం చండీ హోమం నిర్వహించారు. అనంతరం మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం జరిపించారు. గోపు కొమురయ్య వంశీయులు ఆరు దశాబ్దాలుగా ఈ జాతర నిర్వహిస్తున్నారు. గోపు అయిలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మూర్మూరు నుంచి డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా భక్తుల బృందంతో జాతర ప్రాంగణానికి చేరుకున్నారు. సోమవారం వేకువజామున 4 గంటలకు అగ్నిగుండ ప్రవేశం ఉంటుందని గోపు అయిలయ్య తెలిపారు. జాతరకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి బందోబస్తు ఏర్పాటు చేశారు.

స్నేక్ క్యాచర్ మృతి

రామగిరి, మార్చి 9: బేగంపేట గ్రామానికి చెందిన స్నేక్ క్యాచర్ పోతరవేణి భాస్కర్ అలియాస్ పాముల భాస్కర్ (52) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భాస్కర్ 20ఏళ్లుగా రామగిరి మండలం, సింగరేణి, పరిసర గ్రామాల్లో ఎవరి ఇంట్లోనైనా పాములు దూరి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు సమాచారం అందిస్తే చాలు క్షణం లో అక్కడి చేరుకుంటాడు. ఎంతటి విష సర్పమైన పట్టుకొని సురక్షితంగా అటవీ ప్రాంతంలో వదిలి వేసేవాడు. పాములు పట్టడంలో కొంత మంది యువకులకు కూడా తర్ఫీదు ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

సరుకులు అందజేత

రామగిరి, మార్చి 9 : ఆర్జీ –3 ఓసీపీ –2 లో డ్రిల్ ఆపరేటర్‌గా పని చేస్తున్న బొడ్డు వినయ్ కుమార్ సతీ మణి ప్రణతి జన్మదినం పురస్కరించుకొని ఆదివారం కల్వచర్లలోని గణేష్‌నగర్‌కు చెందిన నిరుపేద మహిళకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు.సేవా సంస్థ సభ్యులు ప్రదీప్, సమ్మయ్య యాదవ్ ,వేము అంజి యాదవ్,మామిడి హరీష్, శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

పెద్దపల్లి, మార్చి9: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో సఫా బైతుల్ మాల్ పెద్దపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఫ్తి ఇంతియాజ్, లియాఖత్ ఖాన్, మౌలానా లయీఖుల్లా ఖాస్మి, ముఫ్తి అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

పెద్దపల్లిలో కరాటే పోటీలు

పెద్దపల్లి, మార్చి9: జిల్లా కేంద్రంలో ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీ యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ స్థాయి కుంగ్‌ఫూ,కరాటే పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఏగోలపు సదయ్య గౌడ్, కరాటే మాస్టర్లు, పాల్గొన్నారు.

జేఎన్టీయూలో ముగిసిన క్రికెట్ పోటీలు

రామగిరి, మార్చి 9 : నాలుగు రోజులుగా మంథని జేఎన్టీయూ కళాశాల ఆవరణలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న బీ జోన్ స్థాయి క్రికెట్ లీగ్ కమ్ నాకౌట్ టోర్నమెంట్‌లో లీగ్ పోటీలు ఆదివారం ముగిశాయి. చివరి రోజు కొండగట్టు జేఎన్టీయూ రెండు లీగ్ మ్యాచ్‌లు నెగ్గి సెమీఫైలనల్‌కు అర్హత సాధించింది. గోదావరిఖనికి చెందిన కంటి వైద్యులు దుర్గాప్రసాద్, పిడియాట్రిస్టు మోరే సత్యంబాబు విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీడీ పింగిళి కృష్ణారెడ్డి, ఎంపైర్లు నాగకృష్ణ, సూర్య, సత్య పాల్గొన్నారు.

కొత్త బొగ్గు బ్లాకులు కేటాయించాలి

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న గుర్తింపు సంఘం నాయకులు

గోదావరిఖని, మార్చి 9: రాష్ట్రంలోని కొత్త బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో భట్టి విక్రమార్కను కలిసి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడారు. సింగరేణి సంస్థ మనుగడ కోసం నూతన బ్లాకులను సింగరేణికి అప్పగించాలన్నారు. సత్తుపల్లి, ఓసీ 3, ఇల్లందు ఓసీ 3, గతంలో అనుమితి ఇచ్చిన తాడిచెర్ల గనులను సింగరేణి సంస్థకే కేటాయించి వెంటనే ఉత్పత్తి ప్రారంభించాలన్నారు. మణుగూరు పీవీకే 5, కేటీకే ఓసీ, ఇల్లందు ఓసీల్లో బొగ్గు తీసే పనులను కాంట్రాక్టర్లతో చేయించాలని యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు సారయ్య, కందికట్ల వీభద్రయ్య, వైవీ రావు, మడ్డి ఎల్లయ్య, బ్రాంచీ కార్యదర్శులు ఎస్‌కే బాజీ సైదా, ఆరెల్లి పోశం, జిగురు రవీందర్, ఎంఆర్‌పీ రెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్ ఉన్నారు.

మహాసభకు తరలిన పద్మశాలీలు

హైదరాబాద్‌కు వెళ్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

కోల్‌సిటీ, మార్చి 9: హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన 17వ అఖిల భారత పద్మశాలీ మహాసభలు, 8వ తెలంగాణ పద్మశాలీ మహాసభకు రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి పద్మశాలీలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. రామగుండం పద్మశాలీ సేవా సంఘం, పోపా, మహిళా సంఘం, యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. ఇక్కడ నాయకులు బూర్ల దామోదర్, పోపా అధ్యక్షులు వడ్డెపల్లి దినేశ్, గౌరవాధ్యక్షులు సిరిమల్ల జయరాములు, సిరిపురం నర్సయ్య, అనుమల లక్ష్మీనారాయణ, బొద్దుల వేణు, తాటికొండ రవీందర్, పోరండ్ల కొమురయ్య, గోలి నాగేశ్వర రావు, సత్యనారాయణ, గాలి రాజేశం, వెంకటేశ్, చంద్రయ్య, శంకర్, కనకయ్య, రాజేశ్, వెంగల నర్సయ్య, చింతల రాజేందర్, మహిళలు ఉన్నారు.

మహిళలకు పోటీలు

బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

పెద్దపల్లి, మార్చి9: పట్టణంలోని ముత్యాల పోచమ్మ వాడలో మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఫుడ్ బ్యాంకు వ్యవస్థపాక అధ్యక్షుడు మంథని నర్సింగ్ గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించారు. అనంతరం మహిళలను సన్మానించారు.

ఆర్థిక సాయం

గోదావరిఖని/కోల్‌సిటీ, మార్చి 9: గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మూడు దశాబ్దాలుగా బాయ్‌గా సేవలందిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న దస్తగిరికి కందుల రాజన్న పటేల్ చారిటేబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థికసాం అందించారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ట్రస్టు తరపున ఆదివారం రూ.5వేలు అందజేశారు. దస్తగిరి అనారోగ్యం, కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న కందుల రాజన్న పటేల్ ట్రస్టు చైర్మన్ సాగర్ స్పందించిన తనవంతుగా సాయం అందించారు. అలాగే గూడూరు శ్యాంసుందర్ కుటుంబానికి కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ ఆదివారం రూ. 5వేలు అందజేసింది. శ్యాంసుందర్ భార్య గూడూరి సుశీలా దేవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని కందుల సంధ్యారాణిపోచం పరామర్శించారు. ట్రస్ట్ ద్వారా సాయం అందించారు. ఇక్కడ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల సాగర్, బీజేపీ నాయకులు కోడూరి రమేశ్, గుండబోయిన భూమయ్య, ట్రస్ట్ సభ్యులు బండారి అమర్, అవునూరి సురేశ్, ఎర్రోజు సాయికృష్ణ